
# గురు వైభవం



## సద్గురు శ్రీ నాన్నగారు

# శ్రీ నాన్న చాలీసా

జిన్నూరు వాసా నాన్న శివా జగతికి మూలం నీవే శివా
అరుణాచల రమణావతారం నీలో సృష్టివ్యవహారం
త్రిమూర్తి రూపా శ్రీనాన్నా కరుణించి మము కాపాడోయి
దర్శన మీయగ రావయ్యా ముక్తికి మార్గము చూపుమయా

ధవళ వస్త్రములు ధరియించి భక్తుల నెల్ల ప్రేమించి
రమణ సన్నిధి నీడలో సద్గురునాన్న రూపములో
కలియుగమందున వెలసితివి ప్రేమ కరుణ పంచితివి
జిన్నూరు గ్రామం నీవాసం భక్తులమదిలో నీరూపం

కలలో రమణుని కలుసుకొని రమణ తత్త్వమును తెలుసుకొని
అరుణాచలము వెళ్ళితివి రమణ వ్యాప్తినీ చేసితివి
వెలిగించావు జ్యోతులను మా అందరి హృదయములందు
అచ్చెరువొందెను జిన్నూరు మీ జ్ఞాన బోధనలను గాంచి

లక్ష్మి చేసెను నీ సేవ పత్రిఫలమిచ్చావో నాన్నా
చీకటి లోకం తొలగించి శాంతిలోకం పంపితివి
మానవులందరిని ప్రేమించి నీ ప్రేమతో వారిని కదిలించి
జీవలపైన మమకారము చిత్రమయా నీ వ్యవహారము

నీ ద్వారములో నిలిచితిని నిన్నే నిత్యము కొలిచితిని
అభయమునిచ్చి బ్రోవుమయా ఓ నాన్నీశా దయామయా
ధన్యము జిన్నూరు గ్రామం నీలో నిలిచెను శ్రీ నాన్న
నీ కరుణమయ చూపులకు నశించిపోవును పాపములు

కోరికలే దు:ఖ కారణమని, దు:ఖనివారణకు మార్గముందని
సిద్ధార్థుడు బుద్ధుడైన వైనాన్ని విశదపర్చిన జ్ఞానమూర్తివి
కైలాసములో ఉన్న శివుడే నీ హృదయములో కొలువు ఉన్నాడనీ
కామక్రోధములను వదలమని శాంతి తత్వమును బోధించితివి.

–॥జిన్నూరువాసా॥

జ్ఞాన నేత్రాలతో మము గాంచితివి భక్తులను నీవు బ్రోచితివి
అజ్ఞానమును అంతముచేసి కాపాడితివి జనులందరిని
క్రీగంటి చూపుతో కన్నీళ్ళను కరిగించి కరుణామయుడిగా వెలిగితివి
కూపస్థమండూకాలను సైతం సాగరతీరము చేర్చితివి.

కరుణాసింధూ కరుణించు మాపై కరుణ కురిపించు
సర్వము నీకే అర్పితము పెంచుము భక్తి భావమును
కొందరికేమో రాముడిగా మరికొందరికేమో కృష్ణుడిగా
రమణుడై మా అందరికి దర్శనమిచ్చిన శ్రీ నాన్నా !

భక్తుల పాలిటి పెన్నిధిగా రాజాయమ్మకు తనయుడిగా
విద్యార్థులకు, వృద్ధులకు అండాదండా నీవేగా
అరుణాచలుని ఆశీస్సులను జనులందరికి పంచితివి
ఆత్మబంధువై మా అందరికి ప్రేమను పంచిన శ్రీ నాన్నా!

రేయి పగలు నీ ధ్యానం నిత్యం నీ ప్రవచనాపఠనం
భక్తితో చేయండి ధాన్యము లభియించును ముక్తికి మార్గం
సద్గురు నీ ప్రవచనాలు నాన్నా మాకవి వేదాలు
శరణని వచ్చిన భక్తులను కాపాడి నీవు బ్రోచితివి.

అందరిలోన నీ రూపం నీ కరుణ అతిశక్తిమయం
ఓ నాన్నా మేము మూఢులం ఒసగుమయా జ్ఞానమును
భక్తికి నీవేనయా మూలం నాన్నా మేము సేవకులం
నాన్నా నామము తలచెదము నిత్యము నాన్నను కొలిచెదము.

భక్తిభావన తెలుసుకొని నాన్నను మదిలో నిలుపుకొని
చిత్తముతో శ్రీనాన్న ధ్యానము చేయండి ప్రతినిత్యము
నాన్న చెప్పిన ప్రవచనాలు నివారించును బాధలను
సమాధి నుండి శ్రీనాన్న భక్తులను కాపాడేనోయి

మన ప్రశ్నలకు జవాబులు తెలుపును నాన్న బోధనలు
వినండి లేక చదవండి శ్రీనాన్న సత్యము చూడండి
సత్సంగమును చేయండి శ్రీనాన్న అనుగ్రహమును పొందండి
బేధ భావనను మానండి శ్రీనాన్నే మన సద్గురువండి

వందనమయ్యా రమణేశా ఆపద్బాంధవ నాన్నీశా
మా పాపములు కడతేర్చు మామది కోరిక నెరవేర్చు
కరుణామూర్తి ఓ నాన్నా కరుణతో మము దయచూడయ్యా
మా మనస్సే నీ మందిరము మా హృదయమే నీకు నైవేద్యం

- ॥జిన్నూరువాసా॥

# గురువైభవము - 3

గురువు అంటే శరీరం కాదు గురువు అంటే మనస్సు కాదు గురువు అంటే బ్రహ్మ పదార్థం. గురువు అన్నా, ఆత్మ అన్నా, చైతన్యం అన్నా, దేవుడు అన్నా ఒక్కటే. మేము ఏదో నాలుగు మాటలు చెప్పినంత మాత్రం చేత మేము గురువులం అని కాదు. ఎవరైతే సత్య పదార్థాన్ని తెలుసు కున్నారో వారే గురు శబ్దానికి అర్హులు. అట్టి గురువు మాత్రమే నీకు జ్ఞానాన్ని ఇవ్వగలడు, మీకు శాంతిని పంచి పెట్టగలడు. గురువు మాత్రమే జ్ఞానదాత. గురువు శరీరం ఉన్నప్పుడు కూడా ఆ శరీరం గురువు కాదు. ఆశరీరం మనల్ని ప్రేమించటము లేదు. మీరు వెళ్ళిపోతున్నారు, మేము ఉండిపోతున్నాము, మీరు వెళ్లిపోతే మమ్మల్ని ఎవరు ప్రేమిస్తారు, మళ్లీ ఆ అప్యాయత మాకు ఎక్కడ దొరుకుతుంది, అని ఒకరు భగవాన్ ని అడిగితే అప్పుడు భగవాన్ ఏమన్నారు అంటే ఈ శరీరం ఉన్నప్పుడు కూడా ఈశరీరం మిమ్మల్ని ప్రేమిస్తుందా? ఈ శరీరం మిమ్మల్ని దయగా చూస్తుందా? ఎద్దైతే మిమ్మల్ని

ప్రేమిస్తోందో, ఎద్దైతే మీకు జ్ఞానాన్ని అనుగ్రహిస్తుందో, ఎద్దైతే మీకు శాంతిని ఇస్తుందో దానికి ఈ శరీరానికి సంబంధం లేదు. మిమ్ముల్ని ఆప్యాయంగా చూచేది, కరుణించేది, ఎద్దైతే మిమ్ముల్ని జ్ఞానశిఖరాలకు ఎక్కించటానికి ఏశక్తి అయితే మీకు సహాకరిస్తోందో దానికి చావులేదు. దేహమే ఆత్మ, దేహమే సర్వస్వం ఇలా అనుకోవటం వలన మీకు ఇటువంటి ఆలోచనలు వస్తున్నాయి. భగవాన్ జీవించి ఉన్నప్పటి కంటే ఆయన శరీరం వెళ్ళిపోయిన తరువాతే ఎక్కువ అనుగ్రహం పొందిన వాళ్ళు ఉన్నారు. అందుచేత గురువు యొక్క దేహం పోయిన తరువాత కూడా ఆ గురువు తోటి అనుబంధం నిలబడుతుంది. అది మన అందరకు అనుభవములో ఉన్న విషయమే కదా।

సత్సంగము అవసరమా? సత్పురుషులతోటి స్నేహం అవసరమా? నేను మిమ్ముల్ని చూడటానికి రావటము వల్ల నాకు ఏమైనా ప్రయోజనము ఉంటుందా? లేకపోతే పైసలు ఖర్చు అని నేను తెలుసుకోగోరుతున్నాను అని భగవాన్‌ని ఒకరు

ప్రశ్నించారు. సత్సంగం అంటే ఏమిటో నీకు ముందు తెలియాలి సత్యములో కలిసి ఉండటం సత్‌సంగం సత్యము అంటే వ్యవహారిక సత్యము కాదు, పార యార్ధిక సత్యము. నీ హృదయంలో ఒక సత్యం ఉంది దాని తోటి నువ్వు ఒకటిగా ఉండగలగటమే సత్‌సంగం అన్నారు భగవాన్. నీకు శరీరం తోటి, మనస్సుతోటి, ఇంద్రియాలలోటి, నీకు తాదాప్యం ఎలాగ ఉందో అలాగ లోపల ఉన్న సత్యముతోటి తాదాప్యం పొందాలి. ఆచార్యులు వారు ఏమన్నరు అంటే మనుష్య జన్మ రావటం ముముక్షత్వం రావటం అదివస్తే సరిపోయిందా నీ ముముక్షత్వాన్ని పెంచి పోషించి నిన్ను గమ్యానికి తీసుకోవెళ్ళే గురువు దొరకటం నీకు ఎన్ని జన్మల పుణ్యం ఉంటే కదాఇవి అన్నీ నీకు కలసివచ్చేది. నేను చెప్పినంత మాత్రం చేత నీకు జిజ్ఞాస వస్తుందా? నువ్వు పూర్వం ఎంతో కొంత సత్ కర్మ చేసి ఉండకపోతే ! ... అసలు ముముక్షత్వం లేదు, మనుష్యత్వం కూడా లేదు, సజ్జన సాంగత్యం కూడా నీకు దొరకదు అని ఆచార్యులు వారు చెప్పారు.

గురువు యొక్క ఎపెక్షన్ ఎలా ఉంటుంది అంటే మీరు బట్టలు కొనుక్కోండి అనివారు మీ చేతికి డబ్బులు ఇవ్వరు. వాళ్ళే బట్టకొని అది చూసి కుట్టించేసి ఆచొక్కా మీకు ఇచ్చేస్తారు. జ్ఞాని యొక్క ఎపెక్షన్ అటువంటిది. దీని అర్ధం ఏమిటి అంటే మీరు ట్రూత్‌ని రీలైజ్ చేయటానికి ఏ బలహీనతలు అయితే అడ్డు వస్తున్నాయో వాటిని సాధన చేసి బర్న్ చేసే శక్తి మీకు లేకపోతే ఆయనే శక్తిని మీ లోపలికి పంపించి అవిఅన్నీ బర్న్‌చేసి ఆయన స్వరూపాన్ని మీకు ఇస్తాడు వాడే జ్ఞాన గురువు. నీకు జ్ఞానం సంపాదించాలని ఉంటే పతంజలి చెప్పిన యోగ సూత్రాలు నువ్వు ఆచరించలేక పోయినా, బుద్ధుడు చెప్పినటువంటి సూత్రాలు నీవు ఆచరించలేకపోయినా, మహాత్ముల తోటి సాంగత్యం అయినా నువ్వు చేయగలగాలి. మహాత్ముల తోటి, మహర్షుల తోటి సాంగత్యం లేకుండా నువ్వు సంసార సాగరం దాటగలవా? మహాత్ములతోటి నీకు అనుబంధం లేకుండా నువ్వు దు:ఖం లేని స్థితికి వెళ్ళగలవా? అది నీకు సాధ్యం కాదు. ఈప్లానెట్ లోనే కాదు, ఏ లోకంలో

అయినా సత్పురుషుడి యొక్క వైభవంతోటి సమానం అయినదిఏదీ లేదు. మనం నది దాటానికి ఈత కొట్ట నక్కరలేదు, నావ మీద కూర్చుంటే ఈ ప్రక్కన ఉన్న వాడిని ఆప్రక్కన ఎలా దిగుతావో అలాగ సత్‌పురుషుల సహవాసం నిన్ను బంధంలోంచి మోక్షంలోనికి తీసుకువెళ్ళి పడేస్తుంది. నువ్వు మునిగిపోతావని భయంలేదు, ఈదే వాడికి భయం. నీ ప్రయత్నం ఏమీ అక్కరలేదు. నీకు హోలి కంపెనీ దొరికితే నువ్వు చేసే సాధనలు ఏపాటివి? నిన్ను అజ్ఞానంలో నుండి జ్ఞానంలోనికి, చీకటిలో నుండి వెలుతురులోనికి హోలి కంపెనీయే నిన్ను తీసుకువెళ్ళి పడేస్తుంది. గురువు ప్రేమకు హద్దులు ఉండవు. పరిమితులు ఉండవు. ఆ దయాసాగరం దగ్గరకు వెళ్ళి మనం జుర్రుకోవటమే మీ మైండ్ ఓపెన్ అయి ఉంటే, మీ హార్ట్ ఓపెన్ అయి ఉంటే మీకు సత్ పురుషుల యొక్క వైభవం తెలుస్తుంది. మైండ్ క్లోజ్ చేసుకొని, హార్ట్ క్లోజ్ చేసుకొని సత్‌పురుషుల దగ్గర ఉన్నవారి ప్రభావం నీకేమిపడదు. మీరు సద్వస్తువు కోసము వెతుక్కుంటన్నారు కాని అది మీకు దొరకటం

లేదు. చీకటిలో వస్తువు ఉంటుంది గాని అక్కడ లైటు లేకపోతే అది మనకు కనబడదు. అలాగే మీ హృదయంలో సద్వస్తువు ఉన్నా జ్ఞాని దయలేకపోతే అది కనబడదు. మీకు మీ హృదయంలో ఉన్నది ఏదో తెలుస్తూ ఉంటే దాని సుఖం మీకు అందుతుంది కాని, మీ హృదయంలో సద్వస్తువు ఉన్నా అది తెలియకపోతే దాని సుఖం మీకు అందదు. సద్వస్తువు అనుభవంలో ఉన్నవారు ఎవరైనా తటస్థపడితే వాళ్ళతోటి సహవాసం చేయ్యండి జ్ఞానిసమక్షంలో నీకు తెలియకుండా బాహ్యముఖానికి అలవాటు పడిన మనస్సుకి అంతర్ దృష్టి కలుగుతుంది. ఎక్కడైతే ట్రూత్ ఉందో ఆట్రూత్ వైపుకి మనస్సు ఉపసంహరించు కుంటుంది. సత్యం వైపు నీ మనస్సు ఎప్పుడైతే జరుగుతుందో అలాజరిగి సత్యములో ఐక్యం అయిపోయిందో అప్పుడు నువ్వు ఏదిగా ఉన్నావో అది నీకు తానుగా వ్యక్తమవుతుంది. అది నీకడసారిజన్మ అప్పుడు నువ్వు ఇంకా శవాలని మెయ్యనక్కరలేదు.

నీకు హేపీనెస్ కావాలి కానీ హేపీనెస్ కోసం నువ్వు భగవంతుడి మీద ఆధారపడి లేవు. నువ్వు విషయాల మీద ఆధారపడి ఉన్నావు. విషయాలలో హేపీనెస్ లేదు, వాటిలో దు:ఖం ఉంది. అందుచేత నీకు చివరికి జీవితంలో మిగిలేది దు:ఖం. విషయాలు అనుభవిస్తావు తరువాత ఏమిటి అంటే ముసలి వాడివి అయిపోతావు తురువాత ఏమి చేస్తావు చస్తావు. ఈ పనులన్నీ చావటం కోసమేనా నువ్వు చేసేది, మేన్ ఈజ్ మోర్టల్ కాని నువ్వు ఇమ్మోర్టల్ స్టేట్ పొందటానికి ప్రయత్నం చేయి అంటున్నాడు పరమాత్మ.

మనకు తల్లి అయినా, తండ్రి అయినా, బంధువు అయినా, దేవుడు అయినా, అంతా గురువే మనకు ఎద్దైనా కష్టం వచ్చినప్పుడు రక్షణ బంధువులు ఇవ్వలేరు గురువు ఇచ్చే రక్షణ మన కళ్ళకు కనబడదు, మన చెవులకు వినబడదు. ఆయన ఇచ్చే అనుగ్రహం కూడా పొందినవారికి అది తెలియాలి అని వాళ్ళు అనుకోరు. ఎందు చేతనంటే చైతన్యం లో ఇతరులు లేరు.

మేము గ్రంధాలు బాగా చదువు తున్నాము మాకు జ్ఞానము కలుగుతుందా అని అడిగితే కలగదు అంటున్నారు భగవాన్ ఇంకా భగవాన్ ఏమి చెప్పారు అంటే మీకు గ్రంధపఠనం వలన జ్ఞానము కలుగదు అందులోసందేహం లేదు. నువ్వు చదువుకోవాలంటే చదువుకో నువ్వు అనేక జన్మలనుండి వాసనలు పోగుచేసుకోని వస్తున్నావు, పూర్వ దేహాలు అన్నీ కాలి బూడిద అయిపోయినాయి. అక్కడ నువ్వు సంపాదించుకున్న వాసనలు కోరికలు సంస్కారాలు అనుభవాలు ఇవన్నీ సూక్ష్మ శరీరంతోటి మోసుకొని వస్తున్నావు. ఆ వాసనలు బలీయమైనవి, గురువు అనుగ్రహం లేకుండా ఒక్క వాసన కూడా విడిచి పెట్టదు. నిన్ను బంధించేవి వాసనలే కదా, మీరు చెప్పేది మాకు తెలియటంలేదు అంటారు, మేము చేప్పేది మీకు తెలియటానికి మీ వాసన తెలియనిస్తుందా? ఇలా చేప్పేవాడు గురువు కాకపోతే మీకు ఎవరు ఉన్నారు. అసలు మనకు గురువుని మించిన బంధువు ఉన్నాడా? ఈ బంధువులు ఎవరూ మనకు ఉపకారం చేయనక్కర లేదు. అపకారం చేయకుండా ఉంటే వాళ్ళందరూ మన బంధువులే.

మీరు సమాజంలో వచ్చి అంతా తిరిగి మీరు అలా చేసుకోండి, మీరు ఇలా చేసుకోండి అని చెప్పటం లేదు, ఉపన్యాసాలు చెప్పటం లేదు, రచనలు చేయటం లేదు, అని భగవాన్‌ను ఒక భక్తుడు అడుగుతున్నాడు నేను ఎవరికీ ఏదీ బోధించటము లేదు అని నీకు ఎలా తెలుసు అన్నారు. నాబోధ నీకళ్ళకు కనబడటంలేదు, నీ చెవులకు వినబడటంలేదు, కాబట్టి నేను బోధంచటము లేదు అని అనుకుంటున్నావు బొంగరము స్పీడుగా తిరుగుతున్నప్పుడు అది తిరుగు తున్నట్లు కనబడదు. జ్ఞాని చేసే పని అలా ఉంటుంది. అదినీ కళ్ళకు కనబడదు నీ చెవులకు వినబడదు. ఆ వేగాన్ని నీ కళ్ళు అందుకోలేవు కాబట్టి భగవాన్ ఏమీ పని చేయడం లేదు, తిని కూర్చుంటున్నారు, అని నీకు అనిపిస్తుంది. వారు చేసే పని ఇన్నర్‌గా ఉంటుంది. బాహ్యంగా కనబడదు. లోపల చూపు అన్నవాడికి అది తెలుస్తుంది. మీకు లోపల చూపు ఉంటే గురువు వచ్చి మీ హృదయాన్ని ఎలా తాకుతున్నాడో మీ హృదయంలో ఎలా మార్పు తెస్తున్నాడో మీ జీవితాన్ని ఎలా మలుపు తిప్పుతున్నాడో

అది మీకు స్పష్టంగా తెలుస్తుంది. ప్రార్ధన అంటే మాటలే కదా, ఓరామా, ఓకృష్ణా, ఓ వెంకటేసా, అంటే మన ప్రార్ధనకు సమాధానం చెపుతాడా ఆయనకు చెవులు ఉన్నాయో ఈ ప్రార్ధన విని సమాధానం చెప్పటానికి అని రామకృష్ణుడిని అడిగారు ఆయన ఏమి చెప్పారు, అంటే ఈ పొడి పొడి మాటలకు సమాధానం రాదు, నీ మాట, మనస్సు కలిస్తే నీ కోరిక భగవంతుడు నెరవేరుస్తాడు.

జ్ఞాని యొక్క మౌనం, జ్ఞాని యొక్క అను గ్రహం నీ హృదయంలో ఉన్న నిజాన్ని నీకు పట్టిఇస్తుంది. నీ హృదయంలో ఉన్న నిజం నీకు అనుభవంలోనికి రాకుండా చాలా ఆటంకాలు ఉన్నాయి, ఆ ఆటంకాలను రంపం పెట్టి కోసినట్లుగా కోసి నీ హృదయంలో ఉన్ననిజాన్ని నీకు పట్టి ఇస్తుంది. మౌనం అతి శక్తి వంతమైనది. మీకు పునర్జన్మ తీసుకునే వచ్చే హేతువు లన్నింటికి రంపపు కోత పెడుతూ లోపల చొచ్చుకొని పోయి మీ హృదయంలో ఉన్న నిజాన్ని మీకు పట్టి ఇచ్చేదే గురువుయొక్క మౌనం, అది గ్రహించిన వారు

ధన్యులు. గురువు అంటే శరీరం అనుకోవద్దు, గురువు అంటే బ్రహ్మం గురువు అంటే భగవంతుడే. గురువు అంటే శరీరం అయితే మరణించి నప్పుడు మనకు అనుబంధం పోతుంది కాని గురువు అంటే శరీరం కాదు అదే భగవాన్ చెబుతారు ఈ శరీరం ఉన్నప్పుడు కూడా ఈ శరీరం మిమ్ముల్ని ప్రేమించటంలేదు. ఏదైతే మిమ్ముల్ని ప్రేమిస్తోందో దానికి చావులేదు. మీ ప్రారబ్ధం మిమ్ముల్ని ఎక్కడికి విసిరేసినా మీ హృదయంలో ఉన్న నిజాన్ని మీకు పట్టి ఇచ్చే వరకూ గురువు యొక్క అనుగ్రహం మిమ్ముల్ని వెంటాడుతుంది తరించే వరకూ మిమ్ముల్ని విడిచిపెట్టదు వారు గురువు. గురువు అంటే శరీరం కాదు, గురువు అంటే చావు లేని సత్ పదార్ధం, అందుచేత గురువు శరీరం విడిచి పెట్టినా వారితో అనుబంధం అలా కంటిన్యూ అవుతుంది. ఎప్పటి వరకూ అంటే ఆయన స్వరూపము మనకు ఇచ్చే వరకూ అది కంటిన్యూ అవుతుంది అందుచేత గురువు తోమానసిక అనుబంధం పెట్టుకోండి, శరీరం ప్రధానం కాదు జీవుడికి గురువుతో మానసిక అనుబంధం ఉంటే జీవలక్షణాలు

నశిస్తాయి, గురువు దయవలననే మనం జీవలక్షణాలను దాటి వెళ్ళి పోతాము ప్రకృతి గుణాలను దాటి వెళ్ళిపోతాము.

భగవాన్ అన్నారు అక్షర మణమాలలో ఓ అరుణా చలేశ్వరుడా। నాకు నువ్వే గురువువి, నువ్వే దేవుడివి, నువ్వే డాక్టరువి, నువ్వే మందువి అన్నీ నువ్వే నిన్ను తెలుసుకోవటానికి నాలో ఉన్న కుట్ర ఏదైతే అడ్డువస్తుందో దానిని నీ అనుగ్రహంతో తొలగించి మంచి గుణాలతో నన్న అనుగ్రహించు.

మీరు గిరి ప్రదక్షణ చేసేటప్పుడు శాంతి తరంగాలు కాంతి తరంగాలు, జ్ఞాన తరంగాలు మిమ్మల్ని తాకుతూ ఉంటాయి. అది మీకళ్ళకు కనవబడదు. ఆయన జ్ఞానస్వరూపుడు అజ్ఞానంలో నిద్ర పోతున్న మనలను శాంతి తరంగాల్లు తాకుతూ ఉంటాయి, అంటే మన అజ్ఞానానికి నిప్పుపెట్టాడు. మనలో ఉన్న అజ్ఞానం కాలటానికి కొంత టైము పడుతుంది. అసలు అరుణాచలేశ్వరుడి మీద మనకు ప్రేమ కలిగింది అంటే తరువాత మనం వదులుకుందాము అనుకున్నా ఆయన

మనలను వదలడు. ఆయన స్వరూపం మనకు ఇచ్చే వరకూ ప్రతి జన్మలోను మనలను వెంటడతాడు వారు గురువు నువ్వు రాంగ్ పాత్‌లో వెళుతున్నావు అనుకో అప్పుడు కూడా నిన్న వదలకుండా నీకు అర్దమయ్యేలాగా చెప్పి నిన్నరైటపాత్‌లోనికితీసుకోని వచ్చేవాడు నిజమైన గురువు.

గురువు అంటే బ్రహ్మమే ఆయన నీతో మాట్లాడకపోయినా నీకు అంతర్ దృష్టి కలుగ చేస్తాడు నీ వాసనాక్షయానికి సహాయ సహాకారములు అందిస్తాడు. నిన్ను హృదయగుహలో ఉన్న ఈశ్వరుని దగ్గరకు తీసుకొని వెళ్ళటమేకాదు, అక్కడ స్థిరంగా ఉండేటట్లు చేస్తాడు. నీ మనస్సులో ఉన్న దోషముని విడుదలచేసి నిన్ను హృదయగుహలో ఉన్న ముక్తి స్థానం దగ్గరకు తీసుకుని వెళ్ళే వరకు, నీవు జీవన్ముక్తుడవు అయ్యేవరకూ గురువునిన్ను విడిచిపెట్టడు. దేహంతో, లోకంతో, మనస్సుతో నీకు ఉన్న తాదాప్యం తగ్గించుకోవాలి. నీలోపల ఉన్న చైతన్యంతో తాదాప్యం పెంచుకోవాలి. దేహంతో, మనస్సుతో, లోకంతో ఉన్న

తాదాప్యం పోతే నేను పరిమితుడును కాదు, నేను అపరిమితుడు, నేను అంతటా ఉన్నాను అన్న సంగతి నీకు అనుభవంలోనకి వస్తుంది. శాంతికి వారసుడవు అవుతావు నిర్వాణ సుఖాన్ని అందుకుంటావు.

జ్ఞానాన్ని గురువుని ఆశ్రయించినేర్చుకో గురువు దగ్గర ఎలా ఉండలో ఇక్కడ భగవంతుడు చెపుతున్నాడు హృదయ పూర్వకంగా నిండు మనస్సులో గురువు నమస్కరించు అందులో కపటం ఉండకూడదు. గురువు హృదయంలో జ్ఞానం ఉంటుంది కాని అది రోజూ పొంగదు తగిన భక్తుడు వచ్చినప్పుడు విశ్వాస పాత్రుడు వచ్చినపుడు గురువు హృదయంలో ఉన్న జ్ఞాన సముద్రం పొంగుతుంది. జ్ఞాన సముద్రం పొంగకపోతే గురువు కూడా జ్ఞాన్నాన్ని మన మీద వర్షింప చేయలేడు మనం ఏదైన అడిగేటప్పుడు గౌరవంగా అడగాలి. ఆయనకు ఒక వేళ అనారోగ్యంగా ఉన్నప్పటికి మనం మాట్లాడే విధానం ఆయనకు చెప్పబుద్ధి కలగాలి. గురువును గౌరవించాలి, గురువును సేవించుకోవాలి, గురువు అవసరాలు ఏమిటో వాటిని తెలుసుకొని వాటిని

చూడాలి. తత్వాన్ని దర్శించిన వాడే గురువు గురువు తన హృదయంలో ఉన్న జ్ఞానం గురించి భోదిస్తే జుర్రుకోగలము గాని ఆయన భోదించకుండా ఎక్క డ జుర్రుకుంటాము అది జ్ఞాన పాయసం కంచంలో పాయసం పోయకుండా జుర్రుకోండి అంటే ఏమి జుర్రుకుంటాము జ్ఞానిని గౌరవించి, సేవించి, నమస్కరించి జ్ఞానం గురించి అడిగి తెలుసుకొని జ్ఞాన్నాన్ని సంపాదించుకో అని భగవంతుడు చెప్పాడు. జ్ఞాని ఆత్మలో భగవంతుడే ఉంటాడు అందుచేత జ్ఞానికి పెట్టిన నమస్కారము నాకు అందుతుంది అని భగవంతుడు చెప్పాడు జ్ఞాని భగవంతుడు వేరుకాదు.

మనం ఏదైవాన్ని అయితే ఆరాధిస్తున్నామో ఆ దైవంతో మనకు తాదాప్యం వచ్చేయాలి, గురువుతో మనకు తాదాప్యం రావాలి. ఎవరికైతే ఆత్మజ్ఞానం కలిగిందో, ఎవడైతే పరమాత్మతో తాదాప్యం పొందాడో వాడు శాంతిలో, ఆనందంలో ఊగిసలాడుతూ ఉంటాడు పరమాత్మ జ్ఞానం పొందినవాడు జ్ఞాన గంగలో శాంతి గంగలో ఈదులాడుతూ ఉంటాడు.

నీ గురువు మీద నీకు ఉన్న విశ్వాసం నిజమైతే మృత్యువుకు కూడా భీతి కలుగుతుంది, అది విశ్వాసం యొక్క గొప్పతనం మృత్యువు వచ్చి తీసుకొని వెళుతూ ఉంటే నేను ఎక్కడకు వెళ్లటం లేదు, అంతటా ఉన్నాను గురువు లోనే ఉన్నాను అని అనిపిస్తుంది, గురువు అంటే చైతన్యమే. ఒకసారి బాబా భక్తుడుకి స్వప్నం వచ్చింది బాబానీటిలోనిలబడి ఉన్నారు మోకాలు వరకు నీళ్లు వున్నాయి బాబా నీపాదలకు నమస్కారం పెట్టాలని ఉంది నీపాదలు చూస్తే నీటిలో ఉన్నాయి అంటున్నాడు ఆ భక్తుడు అప్పుడు బాబా అన్నారు పాదాలు దొరకటానికి నీవు చేసిన సాధన ఏమిటి? నువ్వు చేసిన కృషి ఏమిటి? అప్పుడు అతనికి తపన కలిగింది ఆతపన కలిగినప్పుడు బాబానీటిలో నుండి కాళ్లపైకి తీసారు అంటే తపన ఏర్పడ్డాక బాబా పాదాలు భక్తుడికి అందినాయి.

ప్రతి గురువు బోధస్వరూపుడై ఉంటే సరిపోదు ఆయన అనుగ్రహ స్వరూపుడై ఉండాలి. గురువుకు మూడు నేత్రాలు నాలుగు చేతులు, తలకాయలు లేకపోయిన ఆయన శివుడితో, విష్ణువుతో, బ్రహ్మ దేవుడితో

సమానమని, త్రిమూర్తులు చేసే పని గురువు చేస్తాడు అని చెబుతారు. రమణ మహర్షి గారికి అంత్యారామిగా ఉన్న ఈశ్వరుడే గురవు. మీకు ఏదైనా సందేహము ఉంటే భగవాన్ నోటితో చెప్పకుండానే ఆయన మీలోపల అంతర్యామిగా ఉన్నాడు కాబట్టి లోపల నుండే సందేహనివృత్తి చేసేవారు. అది గురువు యొక్క వైభవం. మనలను భగవంతుడిలో ఐక్యం చేసేవాడే గురువు. జనన మరణ చక్రములోనుండి బయటకు రావటానికి గురవు యొక్క పాదాలు నావ లాగా ఉపయోగపడతాయి. మన బంధువులతోటి, స్నేహితులతోటి, పరిసరాలతోటి, పార్టీలతోటి మనకున్న అనుబంధం అసత్యము, అది అంతామిధ్య కళ్ళుమూస్తే ఏమీలేదు. మనకు గురువుతో ఉన్న అనుబంధం జన్మజన్మలకు కంటిన్యూ అవుతుంది. మనం ఎక్కడ జన్మించినా గురువుచేత ఆకర్షింపబడతాము. దేహాన్ని బట్టే స్నేహితులు, బందువులు, విరోధులు, ప్రియం, అప్రియం ఇవి అన్నీ కూడా దేహంతో తాదాప్యం పొందే తలపుమీద ఆధారపడ్డ విషయాలు మనం ఏరోజైతే దైవాన్ని స్మరించమో మనకు ఏరోజునయితే గురువు

యొక్క ధ్యాసలేదో ఆరోజు మనం చనిపోయినవాడితో సమానము.

గురువు చెప్పిన మాటలను శ్రద్ధగా శ్రవణం చేయాలి, శ్రవణంచేసిన ఆమాటలను అనుసరించాలి ఆ మాటలను అనుసరించి అర్ధం చేసుకొని అనభవములోనికి తెచ్చుకోవటానికి ప్రయత్నం చేయాలి, అనుభవములోనికి వస్తే జ్ఞానం యొక్క విలువ, శాంతి యొక్క విలువ అప్పుడు మనకు తెలుస్తుంది. ఈ ప్రపంచములో అన్ని లాభాల కంటే ఏది గొప్ప లాభం అని వ్యాసుడు ప్రశ్నించాడు, మీకు భౌతికంగా ఏదైనా లాభం వచ్చినా అది అసత్యం అని చెప్పాడు. ఒక వేళ భౌతికంగా మీకు వచ్చిన లాభాలు సత్యం అనుకుంటూరు అనుకోండి, ఈ సత్యము దగ్గర ఆగిపోవద్దు, ఈ సత్యం నుండి ఏసత్యం ను తెలుసుకొంటే నీవు అజ్ఞానంలో నుండి విడుదల పొందుతావో ఆసత్యం లోనికి ప్రయాణంచేయి. ఈ ప్రపంచంలో అన్ని లాభాల కంటే ఆత్మ లాభం గొప్ప లాభం అని వ్యాసుడు చెప్పాడు.

దేవుడు చెరుకుగడ అయితే అందులో ఉన్న రసం గురువు. చెరుకు గెడలో పైపెచ్చు, పీచు ఎక్కడో రసం ఇవి అన్నీ ఉంటాయి, అంటే దేవుడిలో అన్ని ఉంటాయి. కాని గురువులో ఇవి ఏమి ఉండవు. చెరుకు గడలో ఉన్న రసమే గురువు ఒకవేళ దేవుడు శిక్ష వేయటానికి చూసినా గురువు మిమ్ముల్ని తప్పించటానికి చూస్తాడు వారు గురువు. ఒకడు పొరపాటు చేసి వచ్చి బాబా గారి దగ్గర కూర్చొన్నాడు అతనిని పట్టుకోవటానికి వచ్చిన వాడు కూడా బాబా గారి దగ్గర కూర్చున్నాడు బాబా గారి దగ్గర నుండి బయటకు వచ్చినపుడు పట్టుకొందాము ఆయన దగ్గర ఈ గొడవ ఎందుకు అనివాడి ఉద్దేశం. పొరపాటు చేసిన వాడు బాబా పాదాలను వదలకూడదని అక్కడే కూర్చున్నాడు ఇద్దరూ కదలటము లేదు గురువు యొక్క దయ ఎలా ఉంటుందో దాని కోసము ఈ ఉదాహరణ చెపుతున్నాను. అప్పుడు బాబా గారు కలుగజేసుకొని పొరపాటు చేసిన వాడిన నువ్వు భోజనం చేసి వెళ్లిపో అన్నారు, పట్టుకోవటానికి వచ్చిన వాడిని నువ్వు రెండు రోజులు ఇక్కడే ఉండి వెళ్ళు

అన్నారు. పొరపాటు చేసిన వాడు ఇంటికి వెళ్ళిపోయిం మరుసటి రోజున మేజిస్ట్రేట్ దగ్గరకు వెళ్ళి నేను చిన్న పొరపాటు చేసాను అన్నాడు మనం ఎవరినైతే పట్టుకోమని పంపామో వాడే ఇది అంతా చేసాడు అని మేజిస్ట్రేట్ అనుకొని వాడికి రూ. 1000/- పెనాలిటి వేయ్యవలసినది కాని రూ. 50/- కట్టి వెళ్లిపో అన్నారు. రెండోవాడు బాబా దగ్గర నుండి రెండు రోజుల తరువాత వస్తాడు వాడిని చూడగానే మేజిస్ట్రేట్ మీకు పురమాయించిన పని బాగానే అయిపోయింది అన్నారు. అంటే బాబా గారు ఇద్దరిని సేవ్ చేశారు ఇద్దరికి సుఖాంతము అయ్యింది. గురువు యొక్క కృప అటువంటిది ఇది గురువుకే సాధ్యం గురువు యొక్క దయ లేకుండా బ్రహ్మానుభవం కలుగదు. కేవలం పుస్తకాలు చదివి జ్ఞానం సంపాదించేద్దాము అని అనుకోవటం ఎటు వంటిది అంటే లక్కతో తయారుచేయబడిన మామిడి పండు నోట్లో పెట్టుకొని రసం పీల్చటం వంటిది. మనం జ్ఞానం పొందటానికి తగిన అర్హత యోగ్యత గురువే పట్టిస్తాడు ప్రారబ్దాన్ని

భరించే శక్తిని కూడా ఆయనే ఇస్తాడు అన్నీ ఇచ్చి మోక్షాన్ని కూడా ఇస్తారు వారు గురువు. బయట ఉన్న చీకటిని సూర్యుడు తొలగిస్తాడు, మనలోపల ఉన్న చీకటి అంటే అజ్ఞానాన్ని తొలగించేవారు గురువు. గురువు అంటే జ్ఞాన సూర్యుడు.

గురువు అంటే మీరు సామాన్యం అనుకోవద్దు. రమణుడు, రామకృష్ణుడు, వారు మహా జ్ఞానులు వారుసామాన్యులు, అనుకోవద్దు మీ పూర్వపుణ్యాన్ని బట్టి మీకు ఒక మహాజ్ఞాని మీద, ఆయన పాదల మీద విశ్వాసం కుదిరితే ఇంజనను తగిలించిన పెట్టెలను ఆ ఇంజను ఎలా లాగుకొని పోతుందో అలాగే ఆయన మిమ్మల్ని తీసుకొనిపోయి మోక్షంలో పడేస్తారు వారు గురువు. పూర్వపుణ్యం లేకపోతే ఆయన మీద మీకు విశ్వాసం కలగదు. పూర్వ జన్మలో మనం సత్కర్మ చేయలేదు అనుకోండి, సజ్జన సాంగత్యం చేయలేదు అనుకోండి, శాస్త్రాన్ని శ్రవణం చేయలేదు అనుకోండి మనకు ఏ మహాత్ముడి మీద గాని అవతార పురుషుడు మీద గాని భక్తి కలుగదు.

రామకృష్ణ పరమహంస గారు శరీరం విడిచి పెట్టాక ఆయన దగ్గర ఉన్న ఒక భక్తుడు వివేకనందుడితో ఏమన్నాడు అంటే మనం ఎన్నుకొన్న గురువు సరిఅయిన వాడేనా ఆయన మనలను ఒడ్డుకు తీసుకొని రాగలడా అనిఅడిగాడు. వివేకానందుడు ఏమని చెప్పాడు అంటే గురువు మీద చలనం లేని విశ్వాసం ఉండాలి. ఆయనకు పాండిత్యం లేదు, డబ్బు లేదు ఏమి లేకపోయినా ఆయనంటే నామనస్సు ఇష్టపడుతుంది కాబట్టి ఆయనను గురువుగా ఎన్నుకోన్నాను. అందులో రాజీ లేదు నీకు ఇష్టం లేకపోతే ఇంకో గురువు దగ్గరకు వెళ్ళవచ్చు అని చెప్పాడు కొంతమంది గురువులు శిష్యులను ఎన్నుకుంటారు కొంతమంది శిష్యులు గురువులను ఎన్నకుంటారు రామకృష్ణ పరమ హంస ఆయనే శిష్యులను ఎన్నుకొనేవాడు. రండిబాబు మీకు ట్రైనింగ్ ఇస్తాను అని చెప్పేవాడు. ఏకలవ్యుడు ద్రోణాచార్యుడిని గురువుగా భావించి విలు విద్య నేర్చుకొన్నాడు, నా విషయంలో భగవాన్ నన్ను ఎన్నుకొన్నారు రమణ భగవాన్ గురించి నాకు ఎవరూ చెప్పలేదు పుస్తకంలోను

చదవలేదు ఆయనే నాకు స్వప్నదర్శనం ఇచ్చి నన్ను ముద్దు పెట్టుకొని ఆయన బడిలోకి తీసుకొన్నారు. పుట్టటం, చావటం మరల పుట్టటం చావటం ఇలా మనం జనన మరణ ప్రవాహంలో కొట్టుకొని పోతూ ఉంటాము. ఈ మహా ప్రవాహంలో నుండి మనలను బయటకు లాగి జనన మరణములతో సంబంధం లేని బ్రహ్మస్థితిని కలుగచేయటము ఒక్క గురువుకే సాధ్యం అయితే రకరకాలు గురువులు ఉంటారు. కొంతమంది గురువులు ఎలా ఉంటారు అంటే మామిడిపండు ఇలా ఉంటుంది అంటే తొక్క ఇలా ఉంటుంది, రసం ఇలా ఉంటుంది, టెంకె ఇలా ఉంటుంది, అని మామిడిపండు గురించి చెప్పి వదిలేస్తారు. కొంతమంది గురువులు ఎలా ఉంటారు అంటే మామిడి పండు గురించి చెప్పటమే కాదు, దానిని తీసుకుని వచ్చి మీచేతిలోపెట్టి దానిని మీ చేత తినిపింప చేస్తారు అటువంటి ఉత్తమమైన గురువులు కూడా ఉన్నారు.

ఆత్మజ్ఞాన సముపార్జనకు అడ్డు వచ్చే వాసనలను, సంస్కారములను తొలగించటానికిగురువు రకరకాలుగా

ప్రయత్నం చేస్తూ ఉంటాడు. ఇనుప సంకెళ్ళను మనం తెంచుకోగలము గాని జన్మాంతరం నుండి వచ్చే వాసనలను నరుక్కోవటం చాలా కష్టం వైరాగ్యం అనే శస్త్రంతో వాటిని నరకాలి అని పరమాత్మ చెప్పాడు. మీకు భక్తి ఉంది అనుకోండి వైరాగ్యం లేదు అనుకోండి, వాసనక్షయంకాదు. ఒకోసారి గురువు విరుద్ధమైన వాతావరణంలో విరుద్ధమైన మనుష్యుల మధ్య పడేస్తాడు. ఎందుచేతనంటే నీలో ఎంత ఓర్పుఉంది నీకు ఎంత సహనం ఉంది అని చూడటానికి అటువంటి పరిస్థితులు క్రియేట్ చేస్తాడు. కొంత మంది సంతానం వలన సుఖ పడినవారు ఉన్నారు కొంతమందికి వారి సంతానమే వారికి శత్రువులు. పూర్వ జన్మలో చేసిన కర్మ అంతా ఖర్చు అవ్వాలి కదూ లేకపోతే లోపల మురికి పెరిగిపోతూ ఉంటుంది, లోపల ఉన్నా మురికి నంతా బయటకు గెంటటానికే అటువంటి పరిస్థితులను గురువు క్రియేట్‌చేస్తాడు ఆ మురికి బయటకు రాకపోతే జన్మలు పెరిగిపోతాయి.

మీరు నన్ను మర్చిపోయినా నేను మిముల్ని మరిచిపోను అని గురవు చెపుతూఉంటాడు ఎందుచేత

నంటే ఆ ప్రేమలో స్వార్ధం లేదు అందుచేత అక్కడ రియాక్షన్ ఉండదు. హ్యూమన్ లవ్ వేరు డివైన్ లవ్ వేరు మనం డివైన్ లవ్ ను ప్రాక్టీసు చేయాలి. యాజ్ఞవల్క్యుడు జనక మహారాజుకు ఆత్మ విద్య గురించి బోధిస్తాడు యాజ్ఞవల్క్యుడు బ్రహ్మ ఋషి ఆయనకు సబ్జక్టు చేతిలో ఉంది అది ఎలా చెప్పాలో తెలుసు. సబ్జక్ట్ వినేటప్పుడు జనక మహారాజుసంతోషంతో ఊగిపోతూ ఉండేవాడు ఆయన సంతోషం పట్టలేక గురువు గారు మీకు 100 ఆవులు ఇచ్చానండీ అనేవాడు. ఒక రోజు ఆయన ఉపదేశానికి ఉబ్బిపోయి బంగారు కాసులు ఇచ్చాను అనేవాడు. గురువుగారి ముఖంలో సంతోషం కనపడేది కాదు ఆయన సబ్జక్టులో లీనమైపోయి ఉండేవాడు. ఇక్కడ జనక మహారాజుకు ఫౌండేషన్ ఉంది. అందువలన గురువు చేప్పేటప్పుడు ఆసబ్జక్ట్ యొక్క అందాన్ని గ్రహించేవాడు టీచింగ్ చేసేవాడు ఎంత గొప్పవాడైనా ఇక్కడ వినే వాడిలో ఫౌండేషన్ లేనప్పుడు అర్హత లేనప్పుడు సబ్జక్టు విలువను గ్రహించలేడు. పది రోజులలో జనక మహారాజుకు

సబ్జక్ట్ చెప్పి చివరలో ఒక మాట చెపుతాడు ముందు నేను చెప్పిన సబ్జక్ట్‌ను మీరు అర్ధంచేసుకోండి దాని తాలుకా సుఖం మీకు తెలియాలి. అప్పుడు మీరు ఎద్దైనా ఇస్తే పుచ్చుకుంటాను కాని కండీషన్ ఏమిటి అంటే నేను గురువు గారికి ఆవులు ఇచ్చాను డబ్బులు ఇచ్చాను అని మీకు జ్ఞాపకం రాకూడదు, అలా మీరు మనస్సులో అనుకున్నా నేను పుచ్చుకోను మీరు డబ్బులు ఇవ్వకపోయినా ఫరవాలేదు నాపట్ల కృతజ్ఞత ఉంటే చాలు అక్కడ మీరు ఇచ్చేఆవులు ముఖ్యం కాదు ఆవులు ఇచ్చేటప్పుడు ఏ దృక్పధంతో ఇస్తున్నారో అదిముఖ్యం. ఆధృక్పధం సరిగా లేకపోతే మీరు ఇచ్చే ఆవులు మమ్ముల్ని సుఖపెట్టవు, సరికదా అనారోగ్యాన్ని తీసుకొని వస్తాయి. మీరు ఇలా ఉండాలి అని చెపుతున్నాను మరి నేను ఎలా ఉండాలి అంటే, నేను కష్టపడి చదువు చెప్పాను అనే విషయం నేను మరిచిపోవాలి. మీరు ఇచ్చిన డబ్బుజ్ఞాపకం ఉండకూడదు కాని మీరు ఇచ్చిన దానికి కృతజ్ఞత కలిగి ఉండాలి, ఒకరి పట్ల ఒకరు కృతజ్ఞత కలిగి ఉండాలి పరస్పరం ప్రేమలు ఉండాలి

మిగిలిన విషయాలు జ్ఞాపకం ఉండకూడదు ఇది గురు శిష్యుల సంబంధం.

మనకు జ్ఞానం రాకుండా మనకున్న అలవాట్లు మనకి అడ్డు వస్తున్నాయి. కొంతమందికి అలవాట్లు లోపల చాలా లోతుగా ఉంటాయి అవి ఎంత లోతుగా ఉంటే నువ్వు అంత కష్టపడి సాధన చేస్తే కాని ఆ అలవాటు బయటకు రాదు, అప్పుడు నీకుగురువు సహాయం ఉండాలి. గురువు యొక్క దయ నోటితో చెప్పలేము, ఆ దయ మాటలకి అందదు గురువు దయ లేకుండా ఆయనని పొందలేము. గురువు చేసే పని ఏమిటి అంటే ఏది తెలుసుకుంటే మీకు స్వేచ్ఛ కలుగుతుందో ఏది తెలుసుకుంటే మీరు సుఖి అవుతారో దానిని తెలుసుకోవటానికి మీకు ఇష్టం లేకపోయిన దానిని తెలుసుకోవాలనే బుద్ధిని కలుగచేసేవాడు గురువే, తెలియ చేప్పేవాడు గురువే, తెలియబడేది గురువే. మీ హృదయంలో ఈశ్వరుడు ఉన్నాడు వాడి తోటి డైరెక్ట్‌గా మీకు అనుబంధం లేకపోతే ఆ వస్తువు తోటి అనుబంధం ఉన్న వాడితోటి సహవాసం చెయ్యండి సహవాసం

చేయడం వలన ఆవస్తువు పొందాలి అనే బుద్ధి మీకు కలుగుతుంది. సజ్జన సాంగత్యం అంటే అంతా వారే చేస్తారు సహజంగా వచ్చేగాలి ఎటువంటిదో సజ్జన సాంగత్యం అటువంటిది. సత్పురుషులతో సహవాసం చేయ్యగా చెయ్యగా మీకు ఎంతో కొంత వైరాగ్యం వస్తుంది. వైరాగ్యం, వివేకం ఇవి రెండూ మనకి కళ్ళు లాంటివి ఏమాట వినాలి ఏ మాట వినకూడదు దానికి వివేకం ఉండాలి కనిపించినదల్లా నాకు కావాలి అంటే వాడికి వైరాగ్యం లేదని అర్థం. పైకి మనం అందరిలా ఉండాలి మనం లోపల ఎంతోకొంత వైరాగ్యాన్ని పోషించుకోవాలి. మనం ప్రతి చిన్న విషయానికి ఉద్రేక పడతాము అనుకోండి ఆలోచనా శక్తి తగ్గిపోతుంది. మన తలంపు, మన ఆలోచన, మన శక్తిని అంతా హృదయం మీద పెడితే మనస్సును హృదయంలో నిలబెట్టి ఉంచితే హృదయంలో ఉన్న సద్వస్తువు ఎదో ఒక టైము లో మనకి అనుభవములోనికి వస్తుంది. మీ హృదయంలో సత్య వస్తువు ఉంది మీకుటుంబంకోసం, గౌరవాల కోసం, అధికారం కోసం,

మీరు ఎంత కష్టపడుతున్నారో హృదయంలో ఉన్న వస్తువును తెలుసుకోవటానికి అందులో 50% కష్టపడినా, ఆ వస్తువు మీకు అనుభవంలోనికి వస్తుంది. మీ కుటుంబాన్ని మీరు ఎంత ప్రేమిస్తున్నారో అందులో సగం ప్రేమ ఈశ్వరుని మీద ఉంటే ఆ ప్రేమ ప్రవాహంలోమీ రాగ ద్వేషాలు కరిగిపోతాయి, ఇదివరకూ మనకు రాగ ద్వేషాలు ఉన్నాయి అనే ఆచూకీ కూడా తెలియకుండా పోతాయి, అట్టిది ఆ వస్తువు తాలుకా అనుభవం, అట్టిది ఆ ప్రేమ. మీరు అనేక జన్మల నుండి పుణ్యకర్మల చేయగా చేయగా సాధన చేయగా చేయగా మీ తపన చూసి లోపల ఉన్నఈశ్వరుడే గురురూపంలో వస్తాడు మీకు గురువు మీద ప్రేమ ఉంటే, ఈశ్వరుడి మీద ప్రేమ ఉంటే ఆ ప్రేమ ప్రవాహంలో మీ రాగ ద్వేషాలు కాలిపోతాయి. బూడిద కూడా కనబడదు. అప్పుడు మీహృదయంలో ఉన్న నిజమే మీకు స్వరూపంగా వ్యక్తమవుతుంది.

ఒకసారి శ్రీకృష్ణ చైతన్య తన గురువు దగ్గరకు వెళ్లి సన్యాసం తీసుకోవాలని ఉంది, అందుచేత నాకు

సన్యాసం ప్రసాదించమని అడుగుతాడు. అప్పుడు గురువుగారు ఏమని చెప్పారంటే సన్యాసం తీసుకోవాలంటే ఇంద్రియ నిగ్రహం, మనో నిగ్రహం ఉండాలి. మనో నిగ్రహం, ఇంద్రియని గ్రహం లేకుండా సన్యాసము తీసుకోవటం మంచిది కాదు అని చెప్పారు. నేను సన్యాససిగా జీవించగలను అని శ్రీచైతన్య గురువుతో చెప్పారు. అప్పుడు గురువుగారు కొంచెం పంచదార తెచ్చి శ్రీకృష్ణ చైతన్య నాలుక మీద వేశారు, ఒక నిముషం తరువాత ఆయన నోటిలోని పంచదారను తీస్తే వేసినప్పుడు ఎలా ఉందో తీసిన తరువాత కూడా అలాగే ఉంది తడి అవ్వలేదు ఇప్పుడు నువ్వు సన్యాసానికి ఫిట్ అవుతావు అన్నారు గురువు గారు.

గురువుయొక్క దయ లేకుండా మీకు ఎంత చదివినా అది మీకు అర్ధమవ్వదు ఒక శబ్దం కూడా మీ గుండెను తాకదు. ఆయన అనుగ్రహం లేకుండా ఉన్నది ఉన్నట్లుగా గ్రహించే శక్తి మనకు రాదు. వివేకానందుడు, బుద్దుడు గురించి చాలా గొప్పగా చేప్పేవాడు మన మహారాజులు, దేవుళ్ళ కంటే ఆయన గొప్పవాడు అవి వివేకానందుడి ఉద్దేశ్యం. బుద్దుడికి

ఇల్లు విడిచి పెట్టి వచ్చాక ఆయనకు ఎప్పుడూ ఇంటి గురించి చింత రాలేదు రాజ్యం గురించి చింత రాలేదు.

భగవాన్ ఎవరో నాకు అక్కరలేదు భగవాన్ ఏమిటో నాకు అక్కరలేదు భగవాన్ ఎందుకో నాకు అక్కరలేదు ఆయనని కొంత మంది గురువు అంటారు కొంత మంది గురువు కాదు అంటారు. కొంతమంది దేవుడు అంటారు, కొంతమంది కాదు అంటారు. ఆగొడవలన్ని నాకు ఎందుకు? ఆయన దగ్గర నుండి నేను శాంతిని పొందుతునాను కాంతిని పొందుతున్నాను, జ్ఞానాన్ని పొందుతున్నాను, మిగతా గొడవలు నాకు ఎందుకు? ఆయన మాటల ద్వారా ప్రేమ ప్రవహిస్తుంది. ఆయన మాట వేరు, ప్రేమ వేరు కాదు ఆ మాటలోనే ప్రేమ కలిసి ఉంటుంది. ఆ మాటలోనే శాంతి కలసి ఉంటుంది, భగవాన్ మాటలోనే జ్ఞానం కలసి ఉంటుంది అన్నారు చలంగారు. మహాత్ములని, మహర్షులని, యోగులని దర్శించుకోవటం వలన మీకు ఒకలాభం ఉంది, మీకు తెలుసున్నా లాభం వస్తుంది మీకు తెలియకపోయిన లాభం వస్తుంది. మీకు తెలుసుండి నిప్పు ముట్టుకున్నా కాలుతుంది తెలియక ముట్టుకున్నా

కాలుతుంది నిప్పు నిప్పే కదా. ఒక సైంటిస్టు నాస్తికుడు భగవాన్ దగ్గరకి వచ్చాడు భగవాన్ గోచి పెట్టుకొని సోఫాలో కూర్చున్నారు మీరు ఏదేశం నుండి వచ్చారు అని ఏమీ మర్యాదలు చేయలేదు భగవాన్ మౌనంగా ఉన్నారు, ఆసైంటిస్టు భగవాన్ సమక్షంలో ఒక అరగంట కూర్చున్నాడు అతను కూడా ఏమీ ప్రశ్నలు అడగలేదు తరువాత అతను అమెరికా వెళ్లిపోయాడు. అతను అమెరికాలో ఒక రోటరీ క్లబ్‌లో మాట్లాడుతూ ఏమన్నాడంటే పూర్వం నేను ఏమనుకునే వాడిని అంటే దేహం చనిపోయిన తరువాత మరణానంతర జీవితం ఉండదు అనుకునేవాడిని కాని, నేను ఒక మహర్షిని చూసాను ఆయన నన్ను ఏమీ పలకరించలేదు నేను ఆయన తోటి మాట్లాడలేదు కానీ, ఆయన సమక్షంలో నాకు ఒక అనుభవం వచ్చింది. మన మనో దేహములతోటి సంబంధం లేకుండా అర్ధకామాలతోటి సంబంధం లేకుండా మన హృదయంలో ఏదో ఉందని స్ఫురించింది ఏదో ఉంది ఆఉన్నది నాకు తెలియటము లేదని కూడా తెలిసింది అన్నాడు. అది ఒక మహా జ్ఞానిని ఒక ప్రేమ స్వరూపుడిని దర్శించటము వలన

వచ్చిన లాభము అన్నాడు సైంటిస్టు. మహాత్ములని దర్శించటం వలన ప్రయోజనం ఏమిటి అంటే వాడి హృదయంలో ఒక సత్యంఉంది అది వాడికి తెలియటం లేదన్న సంగతి తెలుస్తోంది కాబట్టి అక్కడి నుంచి వాడికి తెలుసుకోవాలనే బుద్ధి కలుగుతుంది ఆత్మ జ్ఞానాన్ని సంపాదించటానకి డబ్బు అక్కరలేదు జ్ఞానాన్ని తెలుకోవలనే కాంక్ష ఉంటే చాలు జ్ఞాన సముపార్జనకు అదే పెట్టుబడి అన్నారు.

ఆచార, విచార, ప్రచార వీటి గురించి మన సాంప్రదాయంలో చెపుతారు ఆచారం ఉన్నవాడే ఆచార్యుడు ఆచారం అంటే క్రమ శిక్షణ ఉండాలి గురువుకి ఆచార్యుడి లక్షణాలు ఉండనక్కరలేదు కాని ఆచార్యుడిక గురువు లక్షణాలు ఉండాలి. రామకృష్ణుడు, రమణుడు వీరు గురువులు. శంకరుడు, రామానుజుడు, మధ్యుడు వీరు ఆచార్యులు. గురువులు వారి అనుభవాన్ని చెపుతారు వారి అనుభవానికి వేదానికి సరిగ్గా బంగారం తూచినట్లుగా సరిపోతుంది. ఆచార్యుడు అంటే గీత, బ్రహ్మ సూత్రాలు, ఉపనిషత్తులు తీసుకొని సబ్జక్ట్ చెపుతూ ఉండాలి, వారిని అనుగ్రహించాలి. అనుగ్రహ ఆశీస్సులు

గురువు ఇవ్వాలి, ఆచార్యుడు ఇవ్వాలి. అనుగ్రహం వల్లే భక్తులకు అన్నీ వస్తాయి. విచార అంటే ఆత్మ విచారణ చేయ్యాలి, త్రికరణశుద్ధిగా ఆత్మ విచారణ చేయ్యాలి, ఆచారం లేకుండా విచారణ లేకుండా ప్రచారం చేయ్యటానికి పనికి రాదు. ఆచార, అధ్యయన, ప్రవచనం ఇదొక పద్ధతి. ఆచారం ముఖ్యంగా ఉండాలి శాస్త్రాన్ని బాగా అధ్యయనం చేయ్యాలి, అప్పుడు తరువాత ప్రవచనం. రమణుడు, రామకృష్ణుడు వారి దగ్గరకు వచ్చిన వారికి నాలుగు మాటలు చెప్పేవారు సత్యాన్వేషం లేని వారికి అర్హత లేని వారికి చెప్పినా అంత ప్రయోజనం ఉండదు.

కొంత మంది ఒక వ్యక్తి మీద ఇష్టం ఉంటుంది ఇంకొక వ్యక్తి మీద అ యిష్టం ఉంటుంది, ఒక ప్రాంతం మీద ఇష్టం ఉంటుంది. ఇంకొక ప్రాంతం మీది అయిష్టం ఉంటుంది, ఇలా రాగ ద్వేషాలతో నిండిన హృదయం కలవాడు ప్రవచనానికి పనికి రాడు అమృతస్థితిని ప్రసాదించే శక్తి గురువుకి ఉండాలి గురువు పరిశుద్ధుడు అయితే అనుగ్రహ ఆశీస్సులు ఇవ్వగలగితే త్రిమూర్తులు చేసేపని గురుమూర్తే చేస్తాడు. మీకు

సద్గురువు దొరికితే త్రిమూర్తులు అక్కరలేదు గురుమూర్తే సరిపోతాడు ఆయనే నిన్ను గమ్యానికి చేరుస్తాడు. చెఱువులో ఉన్న నీరు అంతా ఈశ్వరుడు అయితే గురువు ట్యాప్ లాంటివాడు మీ ఇంటిలో ఉన్న ట్యాప్ మీకు కావలసిన నీరు పట్టకొంటారు, అంటే మీకు కావలసిన నీరు అందిస్తాడు అంటే మీ దాహం తీర్చుటానికి గురువు సరిపోతాడు. మీరు జ్ఞానం కోసం ప్రయత్నం చేస్తు ఉంటే పూర్వజన్మల అలవాట్లు, గుణాలు కలపు మొక్కల కింద వచ్చేస్తూ ఉంటాయి. చేనుకు ఎరువు పెట్టినపుడు ఎరువు అంతా కలుపు మొక్కలు లాగేస్తాయి అందుచేత ఆకలుపుమొక్కలు తీసే బాధ్యత కూడా గురువే పెట్టుకుంటాడు. గౌరవలు, అగౌరవాలు ఇవి అన్నీ వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి, ఇవి ఏమీ నిజంకాదు ఇవి అన్నీ ఒక మహా స్వప్నంలో జరిగి పోతున్నాయి. ఆస్వప్నంలో నుండి మిమ్ముల్ని మేల్కొలిపేవాడు ఒక్క గురుమూర్తి మాత్రమే ఈ స్వప్నం లో నుండి బయటకు రావటానికి మీ తెలివితేటలు సరిపోవు మీసాధన సరిపోదు అందులో నుండి మేల్కొలిపి జ్ఞానం వైపుకు కళ్లుతెరిపించేవాడు ఒక్క గురుమూర్తి మాత్రమే.

# మనవి

అంతేలేని గురువు వైభవాన్ని మనం నిరంతరం పఠించటము వలన మన మనస్సు గురువుతో మానసిక మైన అనుబంధంతో మమేకము అవుతుంది. గురువు రూప నామాలతో ఉన్నంత కాలం, ఆయన మన రూప నామాల నుండి బయట పడటానికి ఎంతో సహాయసహాకారాలు తమ అనుగ్రహ భాషణల ద్వారా అందించారు. గురువు రూప నామాలతో ఉన్నా ఆయన వాటికి అతీతుడు అని శిష్యులు గుర్తిస్తే ఇంక ఆయనతో ఉన్న అనుబంధం అనంతము అవుతుంది. గురువు రూపముతో ఉన్నంతకాలం మనలను బయట నుండి లోపలకు పుష్ చేసారు, ఇప్పుడు అంతర్యామిగా ఉండి మనలను లోపలకు గుంజుకుంటున్నారు ఇది అందరికి అనుభవములో ఉన్న సంగతే ఇంతటి సద్గురువు లైన నాన్నగార్కి మన మిచ్చే గురుదక్షణ ఆయనకు మనను సమర్పించుకోవటమే, ఇంత కన్నా మనదంటూ ఏమి లేదండి.

**- సెలవు -**

గురువైభవము - **3**, ది. **12-04-2018.**
**శ్రీ రమణ ప్రింటర్స్**, విజయవాడ.
ఫోన్ : **99850 68630.**

# భగవాన్ శ్రీ రమణ మహర్షి



శ్రీ రమణ ప్రింటర్స్
డోర్.నెం. : 26-20-19, స్వామి వీధి, గాంధీనగర్, విజయవాడ - 3.
ఫోన్ : 99850 68630, 95810 24318